**కథ**

**కె.కె.భాగ్యశ్రీ**

# సముద్రం

అంబరాన్ని తాకాలన్నంత ఆవేశంతో ఉవ్వెత్తున ఎగిసిపడుతూన్న కెరటాలతో భీకరంగా ఘూర్ణిల్లుతున్న సముద్ర గర్జనను తదేకంగా వింటూ ఉండిపోయాడు అభిషేక్.

పశ్చిమాన అస్తమిస్తున్న సూర్యకిరణాలు నీలిరంగు జలనిధిపై పడి వింతగా పరావర్తనం చెందుతున్నాయి. ఎప్పుడూ సాగర సౌందర్యాన్ని వీక్షిస్తూ మైమరచిపోయే అభిషేక్‌కి ఆనాడు చాలా చిరాగ్గా అనిపిస్తోంది.

ఎందుకు కదలిలో ఇన్ని ఆటు పోట్లు! అల్లకల్లోలంగా తీరాన్ని చేరాలని ఆత్రపడే ఈ అలల సయ్యాటలు! ఎవరు వింటారనీ అనంత సాగర ఘోష!

ప్రశాంతత కోసం ఈ కడలిదరికి వస్తే, ఇక్కడి వాతావరణం ఇంటినే తలపించడం ఎంత విచిత్రం!

అక్కడకన్నా ఇక్కడే నయం..కడలి తనతో తాను కలహించుకుంటున్నట్లుగా గర్జిస్తోంది.

కాని...తన ఇంట్లో!?

దాన్ని ఇల్లు అనడం సమంజసం కాదేమో! అది ఇల్లుకాదు. ఇద్దరు సమఉజ్జీలు కయ్యానికి కాలుదువ్వే సమరభూమి. ఏ ఒక్కరూ వెనక్కు తగ్గే ప్రసక్తిలేని భీషణ కదనరంగం.

ఇంటి వాతావరణం మదిలో మెదలగానే అభిషేక్ మనసు చేదు మాత్ర మింగినట్లుగా తయారైంది.

ఛ...ఛ...ఎక్కడికొచ్చినా అదే జ్ఞప్తికి రావడమేంటి? తన ఖర్మ కాకపోతే.

తన స్నేహితులందరి ఇళ్లల్లో వాళ్ల అమ్మ-నాన్నలు ఎంత సఖ్యంగా ఉంటారు. ఒకరితో ఒకరు ఎంత మృదువుగా మాట్లాడుకుంటారు.

మరి తనింట్లోనో!

ఏ ఒక్క విషయంలోనూ ఇద్దరికీ ఏకాభిప్రాయం లేదు.

ఎదిగిన పిల్లల ముందు పోట్లాడుకోకూడదన్న కనీస ఇంగిత జ్ఞానం కూడా లేదిద్దరికీ.

ఏ మాట అడిగినా మీదపడి కరిచినట్లుగా సమాధానం ఇచ్చే తండ్రి, అందుకు తానేమీ తీసిపోనట్లుగా అడ్డగోలుగా వాదిస్తూ మాటల తూటాలు పేల్చే తల్లి.

ఎందుకిలా! తనింటిలోనే ఇలా ఎందుకుంటుంది? ఇది తన పాపమా! లేక భగవంతుడి శాపమా!

పిచ్చెక్కినట్లుగా అనిపిస్తోంది అభిషేక్‌కి.

ఇంజనీరింగ్ ఫైనలియర్‌లోకి అడుగుపెట్టాడు తను. నేడో, రేపో క్యాంపస్ ఇంటర్వ్యూలు జరుగుతాయి. తనకి ఉద్యోగం దొరుకుతుందని ఖాయంగానే అనిపిస్తోంది. అప్పుడు వీళ్లకి దూరంగా...తనకి అందని దాక్షలా మిగిలిన మనశ్శాంతిని వెతుక్కుంటూ వెళ్లిపోవచ్చును.

ఇంకా తనకి ఇరవై ఒకటన్నా నిండలేదు. అప్పుడే తన పెళ్లి గురించి యుద్ధాలు ప్రారంభమయ్యాయి వాళ్లిద్దరి మధ్య.

తన బుద్ధిగడ్డి తిని, తననేదో మాయ ఆవహిస్తే తప్ప వీళ్లు చెప్పినదానికి తలవంచడు. ఈ నరకంలోకి ఇంకొక అమాయకురాలిని లాగే ప్రయాస దేనికి?

అతడికి అప్రయత్నంగా 'స్వయంవరం' సినిమా గుర్తొచ్చింది. అందులో వేణు పాత్ర పెళ్లి గురించి వెలిబుచ్చిన అభిప్రాయం అక్షరాల నిజం.

అసలు పెళ్లి అనే ప్రక్రియే అర్థరహితం.

ముక్కు మొహం తెలియని ఇద్దరు స్త్రీ పురుషులను వివాహబంధంతో ముడివేసి, తన్నుకు చావండి అంటూ 'లైసెన్స్' జారీ చేస్తారీ పెద్దవాళ్లు.

అది మొదలు...పొసగని మనోభావాలు, పొంతన లేని అభిప్రాయాలతో అనుక్షణం బద్ధశత్రువుల్లా కొట్టుకుఛస్తారు.

అలాంటి పెళ్లికి..వ్యక్తి స్వేచ్ఛను హరించి, జీవితమంటే విరక్తి కలిగించే పెళ్లికి తన జీవితంలో ప్రాధాన్యతే లేదు.

అభిషేక్ భావోద్వేగాలతో సంబంధం లేనట్లుగా సముద్రం అలా గర్జిస్తూనే ఉంది. అలుపు-సొలుపు లేకుండా.

చేతి వాచీ చూసుకున్నాడు. అప్పుడే తొమ్మిది కావస్తోంది. బీచ్‌లో జనం పలుచబడ్డారు. ఎందుకో ఇంటికి వెళ్లాలనిపించడం లేదు. కానీ తప్పదు.

ఎంత ఆలస్యమైనా తను చేరవలసింది అక్కడికే. పైగా లేట్‌గా వెళ్తే గుమ్మంలోనే ఆపేసి కడిగిపారేస్తాడు తండ్రి.

అశాంతిగా జుత్తు పీక్కున్నాడు అభిషేక్.

పోనీ..అమ్మమ్మ దగ్గరికెళ్తే!?

అవును. తనకి కాస్తంత మనశ్శాంతి లభించేది ఆ ఇంట్లోనే. అత్తయ్య మామయ్యల అన్యోన్యతను చూస్తేనే తన కడుపు నిండిపోతుంది.

తన సైకిల్ తీసుకొని వాళ్లింటివైపు బయలుదేరాడు అభిషేక్.

ooo

"ఎవరూ! అభిషేకా? ఏం నాన్నా ఇంత రాత్రప్పుడు వచ్చావు? లోపలికి రా?" తలుపు తీసిన రాజేశ్వరి ప్రేమగా పలకరించింది అతడిని.

"ఏం లేదత్తయ్యా..ఎందుకో..ఇవాళ నీ చేతివంట రుచి చూడాలనిపించింది" ముఖం మీద నవ్వు పులుముకున్నాడు అభిషేక్.

మనసులో మంటలు చెలరేగుతూంటే బయటకు శాంతి మంత్రాలు వల్లిస్తూ నటించడం ఎంత కష్టం!

"అయ్యో..దానికే భాగ్యం! వెళ్లి కాళ్లు చేతులు కడుక్కురా..నీకు, మీ మామయ్యకు వడ్డించేస్తాను" అంటూ దారి వదిలింది రాజేశ్వరి.

"బావా" అంటూ అతడిని చుట్టుకున్నారిద్దరు సిసింద్రీలు. వాళ్ల భుజాల మీద చేతులు వేసి లోపలికి నడిచాడు అభిషేక్.

అమ్మమ్మ సుభద్రమ్మ అప్పటికే భోజనం చేయడం ముగించి, హాల్లో మంచం మీద కూర్చొని ఏవో శ్లోకాలు పఠించుకుంటోంది.

అతడిని చూస్తూనే "ఏరా బంగారం, అమ్మమ్మ మీద గాలి మళ్లిందా!" అడిగింది నవ్వుతూ.

"అమ్మ...మ్మా!" ఆమె ఒడిలో పసిపిల్లాడిలా ముఖం దాచుకున్నాడు అభిషేక్.

ఆమె మురిపెంగా అతడి తల నవరించింది. ఆ స్పర్శ అతడికి ఏదో ఓదార్పును అందించింది.

"ఏరా అభీ..బాగున్నావా? ఎలా ఉన్నాయి స్టడీస్?" అప్పుడే స్నానం చేసొచ్చిన శరణానంద్ ప్రశ్నించాడు తల తుడుచుకుంటూ.

"ఫైన్ మామయ్యా! క్యాంపస్‌లో సెలక్టవుతానను కుంటున్నాను.." వినయ పూర్వకంగా బదులిచ్చాడు అభిషేక్.

"రండి..భోజనం వడ్డించాను" రాజేశ్వరి పిలిచింది.

**ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది కథలపోటీలో ఎంపికైన రచన**



ఆమె చేసిన వంటకాల రుచిని మెచ్చుకుంటూ అన్నం తినసాగాడు అభిషేక్. నిజానికి అవి తల్లి చేసినంత రుచికరంగా లేవు. ఆమె అంత బాగా వంటచేసినా.. తినేవేళకి ఏదో విషయం మీద వాదోపవాదాలు పెరుగుతాయి ఇరువురికీ.

అంతే...అమృతమయమైన పదార్థాలన్నీ విషతుల్యమైపోతాయి.

ఆయనేదో అంటారు. ఈవిడ ఊరుకోదు. విషయాన్ని సాగదీస్తుంది. ఫలితం కేకలు..అల్లరి.

ఇక్కడ వాతావరణంలో ఈ ప్రశాంతత పదార్థాల రుచిని ఇనుమడింపచేస్తోంది కాబోలు.

అతడి ఆలోచనల్ని చెదరగొడుతూ మోగింది హాల్లోని టెలిఫోన్.

దాన్ని తీసిన రాజేశ్వరి "ఆ..వదినా..నేనే..అభిషేకా! ఇప్పుడే వచ్చాడు. వాళ్ల మామయ్యతో కలిసి భోం చేస్తున్నాడు. ఈ రాత్రి ఇక్కడే వుంటాడు. పిల్లలు కూడా వాళ్ల బావతో గడపాలని ముచ్చటపడుతున్నారు. ఆ...ప్రొద్దున్నే పంపేస్తాను" అంటూ ఫోన్ పెట్టేసింది.

"ఎవరూ! సరోజేనా?" భోజనం ముగించిన శరణానంద్ 'బ్రేవ్' మని త్రేనుస్తూ అడిగాడు.

"ఆ..." అని బదులిచ్చి "ఏమయ్యా అభీ..అమ్మతో చెప్పి రాలేదా! ఒకటే కంగారుపడుతోంది. మీ ఫ్రెండ్సందరి ఇళ్లకీ ఫోన్ చేసి కనుక్కొని, ఆఖరుకి ఇక్కడికి చేసింది. ఇక్కడికి వస్తున్నానని ఒక్క ముక్క చెప్పి వస్తే నీ సొమ్మేం పోయిందీ..." చనువుగా మందలించింది రాజేశ్వరి.

"ఇప్పుడేమైందని అంత టెన్షన్ పడడం..నేనేమన్నా చిన్నపిల్లాడినా! తప్పిపోడానికీ.." ఉక్రోషంగా చిర్రుబు

గ్రులాడాడు అభిషేక్.

వాళ్లు తిన్న కంచాలు తీసి టేబుల్ క్లీన్ చేస్తూ - "అమ్మా నాన్నల కళ్లకి పిల్లలు ఎప్పుడూ చిన్నవాళ్లుగానే కనిపిస్తారు. అందరిదాకా ఎందుకూ! మీ అమ్మమ్మ చూడు..ఇద్దరు పిల్లల తండ్రైన మీ మామయ్యను ఎంత గారాబం చేస్తారో.." నవ్వింది రాజేశ్వరి.

చల్లబడ్డాడు అభిషేక్.

పిల్లలిద్దరినీ తీసుకొని డాబామీదికి వెళ్లాడు. వెన్నెల పిండారబోసినంత తెల్లగా మెరిసిపోతోంది. చాపలు, దుప్పట్లు పరుచుకొని పడుకున్నారు ముగ్గురూ.

వాళ్లతో కాసేపు కథలు, కబుర్లు చెప్పాక మనసు తేలికపడింది.

మెల్లగా వీస్తున్న చల్లనిగాలి దేహాన్ని తాకగానే హాయిగా కళ్లు మూతలు పడ్డాయి.

ooo

"సరోజా..మొన్న టెలిఫోన్ బిల్ కట్టమన్నాను. కట్టే శావా లేదా" ఆఫీస్‌కి బయలుదేరే హడావుడిలో ఉన్న శ్యామసుందర్ ప్రశ్నించాడు కంగారుగా.

"నేనా! నేనెక్కడ కట్టాను? రేపు సెలవు పెడతానని, నేనే కట్టేస్తానని మీరు మొన్న అనలేదూ.." సరోజ బదులిచ్చింది.

అంతే శ్యామసుందర్‌లో కోపం ఉవ్వెత్తున పొంగింది.

"ఛీ..అన్నింటికీ నేనే ఛావాలి. ఏం నాలుగడుగులు వేస్తే పోస్టాఫీస్ ఉంది కదా..కాస్త వెళ్లొస్తే అరిగిపోతావా! లేక పోతే పాదాలు కందిపోతాయా?" కస్సుమన్నాడు అర్ధాంగిమీద.

సరోజ కూడా అదే స్థాయిలో స్పందిస్తూ "అవును పాపం. బయటక దుగేస్తే నా పాదాలు కందిపోవడానికి తమరు నన్ను పట్టుపరుపుల మీద నడిపిస్తున్నారుగా!" అంది వెటకారం తన స్వరంలో ధ్వనింపజేస్తూ.

"ఆ..ఆ..మీ నాన్న నాకు మాణిక్యాల రాశులు కట్నంగా ఇచ్చాడు. మీరు మహారాణీవారని మేం మరచిపోయాం. అందుకే పట్టుపరుపులు వేయించడం విస్మరించాం" శ్యామసుందర్ సమాధానంలోని ఘాటు, మూకుట్లో పోపు ఘాటుని అధిగమించింది.

"మధ్యలో మా నాన్న నాడిపోసుకోవడం దేనికి? అయినా ఇంటా బయటా కూడా గిర గిరమని తిరుగుతూ పనిచేయడానికి నాకేం పది కాళ్లు, పది చేతులు లేవు. ఇంట్లో నాకెంత చాకిరీ ఉంటోందో మీకేం తెలుసు?..నోటి కొచ్చినట్లు నిష్ఠూరాలు వేయడం తప్పు!" దురుసుగా అంది సరోజ.

"నువ్వొక్కర్తివే పనులు చేస్తున్నట్లుగా పెద్ద ఫీలయి పోనక్కరలేదు. ఈ పనులు అందరాదవాళ్లు చేసుకునేవే" దెప్పి పొడిచాడు శ్యామసుందర్.

"అంటారంటారు...ఎన్నన్నా ఎక్కడికీ పోలేననే కదా మీ ధీమా!" ఏడుపు ఛాయలు తొంగి చూశాయి సరోజ పలుకులలో.

అసహనంగా చెవులు మూసుకున్నాడు అభిషేక్. తండ్రి అధికారం, తల్లి పెడసరం..వీటి రెండిటి నడుమ కుదరని సమన్వయం..దీనికి అంతం లేదా!

ఎంతో సంబరంగా క్యాంపస్ ఇంటర్వ్యూకి హాజర వుదామని బయలుదేరుతూ ఉంటే..ఈ రణగొణ ధ్వనేంటి అపశకునంలా!

అనంత వాహినిలా అలా సాగిపోతూనే ఉంటుందీ అకారణ రణం.

ఇదెక్కడి వరకూ పోయి ముగుస్తుందో అనూహ్యం.

వెళ్లొస్తానని వాళ్లతో చెప్పబుద్ధి కాలేదు అభిషేక్‌కి. మౌనంగా బ్యాగ్ భుజాన వేసుకుని బయట పడ్డాడు.

"అన్నయ్యా! అమ్మ టిఫిన్ బాక్స్ తీసుకెళ్ళమంటోంది" వెనగ్గా శిరీష అరుస్తున్నా పట్టించుకోలేదతడు.

ooo


అభిషేక్‌కి ఏవో మహా సామ్రాజ్యాలని జయించినంత గర్వంగా ఉంది. అంబరాన్ని చుంబించినంత సంబరంగా ఉంది.

ఆరోజు జరిగిన క్యాంపస్ సెలక్షన్స్‌లో ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం సాధించాడతడు...అదీ చెప్పుకోదగినంత పెద్ద జీతంతో..

అతడికి అభినందనలు తెలియజేశారు మిత్ర బృందమంతా.

## డేరింగ్ బిజినెస్ లేడీ!

*మాజీ విశ్వసుందరి, బాలీవుడ్ భామ సుస్మితాసేన్ కేవలం సినిమా తారగానే వుండిపోకుండా మంచి వ్యాపారవేత్తగా కూడా స్థిరపడాలని అనుకుంటోందిట. అందులో భాగంగానే సొంతంగా చిత్రనిర్మాణాన్ని చేపట్టిందీమధ్యనే. ఇదే కాదు, తన కంపెనీ ద్వారా చెయిన్ ఆఫ్ హోటల్స్‌ని ప్రారంభించాలని సన్నాహాలు చేస్తోందిట. ముందుగా కోలకతాలో ఆరంభించి ఆ తర్వాత దేశ వ్యాప్తంగా ఈ హోటల్ బిజినెస్ నడపాలనే ఉద్దేశంతో సుస్మిత వుందిట.*



తన ఆనందాన్ని అత్యంత ఆత్మీయులతో పంచుకుని వారి మెప్పుపొందాలనిపించింది అభిషేక్‌కి.

ఎప్పుడూ పోట్లాడుకుంటూ ప్రొద్దుపుచ్చే తల్లిదండ్రులకి ఈ శుభవర్తమానం తెలియచేయాలనిపించలేదెందుకో.

మరెవరున్నారు? తన మదిలో ఉద్భవించే అనుభూతులను పంచుకోవడానికి?

ఎందుకు లేరు! అమ్మమ్మ ఉందిగా! ఆవిడ ఒడిలోనే తనకి ఓదార్పు లభిస్తుంది. తన విజయాన్ని మనస్ఫూర్తిగా ఆస్వాదించగల ఉదాత్తమైన మనసు ఆమెకే ఉంది.

అమ్మమ్మగారి ఇంట్లోకి అడుగుపెట్టబోతూ..ఇంటికి తాళం వేసుండడం గమనించి ఆశ్చర్యపోయాడు.

ఈ వేళలో ఇల్లు తాళం పెట్టి ఎక్కడికి వెళ్లారు వీళ్లు!

అతడి రాకను గమనించిన ప్రక్కింటావిడ గబ గబ వచ్చి "బాబూ..నువ్వు సుభద్రమ్మగారి మనవడివే కదూ" అంటూ పలకరించింది.

"అవునండీ.." విస్మయంగా చూశాడు అభిషేక్.

"మీ నాన్నగారికి యాక్సిడెంట్ అయ్యిందట. బాలాజీ నర్సింగ్‌హోమ్‌లో జాయిన్ చేశారుట. నువ్వొస్తే అక్కడికి రమ్మని మీ మామయ్యగారు చెప్పమన్నారు" పాఠం అప్పచెప్పినట్లుగా గడగడ వల్లించిందామె.

విద్యుద్ఘాతం తగిలిన వాడిలా బిగుసుకుపోయాడు అభిషేక్.

"ఓ మైగాడ్..నాన్నకి యాక్సిడెంటయ్యిందా!" అప్రయత్నంగా పైకే అనేశాడు.

అన్నాళ్లుగా అతడి మనసులో కన్నవారిపట్ల ఆవరించుకుని ఉన్న విముఖత ఆ వార్తవినగానే పటాపంచలయిపోయింది.

ఆగమేఘాల మీద ఆసుపత్రికి చేరుకున్నాడు.

"అన్నయ్యా!" అతడిని చూడగానే చుట్టుకుపోయి బావురుమంది హాస్పిటల్ మెట్లమీదే ఎదురైన శిరీష.

ఆమెను పొదివిపట్టుకొని లోపలికి నడిచాడు అభిషేక్.

శ్యామసుందర్‌ని ఐ.సి.యులో ఉంచారు. బయట వరండాలో కూర్చుని ఉన్నారందరూ. సరోజ పరిస్థితి దారుణంగా ఉంది. ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోయింది.

ఆమెను ఓదారుస్తున్నారు మేనత్త, అమ్మమ్మలు.

కొడుకును చూస్తూనే "ఒరేయ్ అభీ..చూశావురా ఎంతఘోరం జరిగిపోయిందో" నెత్తి, నోరు కొట్టుకుని గగ్గోలు పెట్టింది సరోజ.

ఆమెను దగ్గరగా తీసుకుని "ఊరుకోమ్మా! నాన్నకేం కాదు" ఊరడించాడు అభిషేక్.

"ఆయనకేదన్నా అయితే...నేను ప్రాణాలతో ఉండనురా" మళ్లీ ఏడ్చిందామె కదిలి కదిలి.

ఆమె మాటలు విని ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయాడు అభిషేక్.

"పొద్దున్నే పదింటికి జరిగింది యాక్సిడెంట్. ఇరవై నాలుగ్గంటలు గడిస్తే గానీ ఏమీ చెప్పలేమన్నారు" దిగులుగా చెప్పాడు శరణానంద్.

"మరి వెంటనే నాకెందుకు ఫోన్ చేయలేదు?" బాధతో నిలదీశాడు అభిషేక్.

శరణానంద్ సరోజ ముఖంలోకి ఓసారి చూసి "మీ అమ్మే చేయవద్దంది. క్యాంపస్ ఇంటర్వ్యూ జరుగుతున్న సమయంలో నిన్ను డిస్ట్రబ్ చేయడం ఇష్టం లేదు ఆమెకి" సంజాయిషీ ఇచ్చాడు.

ఏదో వేదన మదిని ఆవరించింది అభిషేక్‌కి.

ఆ రాత్రంతా ప్రాణాలు పిడికిట్లో పెట్టుకుని, క్షణమొక యుగంలా గడిపారందరూ.

తెల్లవారాక, శ్యామసుందర్‌కి ప్రాణభయం తప్పిందన్న శుభవార్త వినిపించాడు డాక్టర్. అందరూ అతడి అనుమతితో లోపలికి వెళ్లారు.

చిన్నప్పటి నుండీ తనను గుండెలపై వేసుకుని పెంచి, అన్ని సరదాలు తీర్చిన తండ్రిని ఒంటినిండా దెబ్బలతో, అసహాయ స్థితిలో హాస్పటల్ బెడ్‌మీద చూడాల్సి రావడంతో విల విల లాడింది అభిషేక్ హృదయం.


స్పృహలో కొచ్చిన శ్యామసుందర్ మొదటగా అడిగిన ప్రశ్న "స..సరోజ ఎక్కడ?"

అతడి కళ్లు నలువైపుల ఆతృతగా వెతుకుతున్నాయి.

"ఇక్కడే ఉన్నానండీ" అతడితల వైపు కూర్చున్న సరోజ అంది. అతడి చేతిని ఆప్యాయంగా తడుముతూ.

"సరూ...ఏంటలా పీక్కుపోయావు..రాత్రి పడుకోలేదా" శ్యామ్‌సుందర్ స్వరంలోని మార్దవం అభిషేక్‌ని అబ్బురపరిచింది.

"చాల్లే ఊరుకోండి. మీరు ఇలా రాక్తాలోదుతూ తెలివిలేకుండా పడుకుంటే నాకు నిద్దెరెలా పడుతుంది?" సున్నితంగా మందలించింది సరోజ.



"నా ..నాది గట్టిప్రాణం..సరూ..అంత వేగం ఏం అయిపోను" అంత బాధను పళ్ల బిగువున అదిమిపెడుతూ నవ్వాడు శ్యామసుందర్ నీరసంగా.

సరోజ కలత నిండిన చూపులతో కంగారుగా "అమంగళం మాటలాడకండి. మీకేదైనా అయితే నేను గుండె పగిలి ఛావనూ" అంది అతడి నోరు మూసేస్తూ.

"పిచ్చిదానా..నీ మనసు నాకు తెలియదనుకుంటున్నావా! అన్నట్లు..అభి...జాబో" అంటూ కొడుకుకేసి చూశాడు ప్రశ్నార్థకంగా.

"సెలెక్టయ్యాను నాన్నా" అభిషేక్ చెప్పాడు తండ్రి సరసన కూర్చుంటూ.

"హమ్మయ్య..ఇక..నాకొచ్చిన భయమేమీ లేదు. ఒక వేళ నేనేమైనా మీ అమ్మని కంటికి రెప్పలా కాచుకోవాలి..అది అసలే అమాయకురాలు.." రుద్ధమైంది శ్యామ్‌స్వరం.

"ఊరుకోండీ..అలా మాట్లాడితే నేను భరించలేను" బావురుమంది సరోజ.

అభిషేక్ కదిలిపోయాడు. తల్లిదండ్రుల మధ్య ఇంతటి అన్యోన్యత ఉందా! మరి ఎప్పుడూ పోట్లాడుకుంటారేం? వారి మనసుల్లోని ప్రేమానురాగాలను ఒక్కసారీ ప్రకటించుకోరెందుకు? ఎన్నో ప్రశ్నల పరంపరలు.

విశ్రాంతి తీసుకోమని తండ్రికి చెప్పి, బయట కారిడార్‌లోకి నడిచారు అందరూ. సుభద్రమ్మ ప్రక్కనే కూర్చుని ఆమె ఒడిలో ముఖం దాచుకున్నాడు అభిషేక్. శరణానంద్ దంపతులు వారి పిల్లలని, శిరీషని తీసుకొని ఇంటికెళ్లారు.

"ఏరా నాన్నా! భయపడ్డావా! మరేం ఫరవాలేదు. ఆ దేముడి దయవలన గండం గట్టెక్కింది" అంది సుభద్రమ్మ మనవడిని అనునయిస్తూ.

"అమ్మమ్మా..మరే..మరే.."

అతడు ఏదో అడగాలని అనుకుంటూ, అడగ

## తెలుగు తెరపై కరీనా?

బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్లలో ఒకామెగా చెలామణీ అవుతున్న కరీనా కపూర్ త్వరలోనే ఓ తెలుగు చిత్రంలో నటించవచ్చనే వార్త జోరుగా వినిపిస్తోంది. పవన్ కల్యాణ్ హీరోగా 'పులి' అనే సినిమా నిర్మాణం కానుంది. ఇందులో హీరోయిన్‌గా కరీనా కోసం నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. 'జబ్ వుయ్ మెట్' తర్వాత అటు ఉత్తరాదినే కాకుండా దక్షిణాది ప్రేక్షకుల్లోనూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న కరీనా కపూర్ 'పులి' సినిమాలో గనక నటిస్తే ఆ సినిమాకి క్రేజ్ పెరగడం ఖాయం.

లేక సంశయిస్తున్నాడని అర్థమైంది సుభద్రమ్మకి.

"అడుగు నాన్నా" అంది మృదువుగా.

"అమ్మ-నాన్నలకి ఒకరంటే ఒకరికి అంత ప్రేమ ఉందికదా! మరి ఎప్పుడూ తగువులాడుకుంటారెం దుకు?" తన మనసులో సందేహాన్ని బయటపెట్టాడు అభిషేక్.

సుభద్రమ్మ నవ్వింది. మనవడి అమాయకత్వానికి ముచ్చటేసిందామెకి.

"పిచ్చితండ్రీ..దెబ్బలాడుకున్నంత మాత్రాన ఒకరి మీద ఒకరికి ప్రేముండదని ఎందుకనుకుంటావు?" అంది.

"ఏమో! ఎప్పుడూ అలా అనిపించలేదు. నాన్నగారు ఏదో కోపంతో అమ్మని ఏదో ఒకటి అనడం..ఆవిడేమో ఘోరంగా రియాక్ట్ అవడం..ఇవన్నీ చూస్తే చాలా చిరా కనిపించేది. ఇవాళ అమ్మ నాన్న క్షేమం కోసం అలా అల్లాడిపోతూ ఉంటే ఏదో అద్భుతాన్ని చూసినట్లుగా అనిపిస్తోంది. నాన్నా అంతే..తాను ప్రాణాపాయస్థితిలో ఉండి కూడా అమ్మకోసమే ఆలోచిస్తున్నారు. నిజంగా నమ్మలేకపోతున్నాను" అభిషేక్‌లోని ఆశ్చర్యఛాయలు ఇంకా వైదొలగలేదు.

"వెర్రివాడా..అదా నీ సందేహం? మీ అమ్మ - నాన్న అనే కాదు. చాలామంది భార్యాభర్తలంతే..నిత్యం కల హించుకుంటేనే గానీ ఉండలేరు. అంతమాత్రాన వాళ్లందరూ ఇష్టంలేని సంసారాలు చేస్తున్నట్లేనా?" ఎదురు ప్రశ్నించింది సుభద్రమ్మ.

మాటలు రానట్లుగా ఉండిపోయాడు అభిషేక్.

కాస్సేపటి తరువాత ఏదో స్ఫురించినట్లుగా "మరి..అత్తయ్య-మామయ్య ఎప్పుడూ దెబ్బలాడు కోరేం? ఒకవేళ మామయ్య మూడ్ బాగాలేక కసు రుకున్నా అత్తయ్య నోరిప్పదు. కానీ మా అమ్మ అలా కాదే! ఢీ అంటే ఢీ అంటుంది" కినుకగా చెప్పాడు.

"మీ అత్తయ్య పోట్లాడదని నీకెవరు చెప్పారు?" ముసి ముసిగా నవ్వింది సుభద్రమ్మ.

తెల్లబోయాడు అభిషేక్. "అమ్మ..మ్మా!" అన్నాడు ఆశ్చర్యంగా.

"అవును నాన్నా! మీ అత్తయ్యకీ కోపతాపాలు న్నాయి. కాకపోతే మీ అమ్మలా వెంటనే నోరు పారేసు కోదు. సమయం చూసి వాత పెడుతుంది. ఏ కాంతంలో దెప్పిపొడుస్తుంది" మళ్లీ నవ్వింది సుభద్రమ్మ.

ఆమెకి మనవడితో అలా మాట్లాడుతూ ఉంటే సర దాగా అనిపిస్తోంది.

నోరెళ్లబెట్టాడు అభిషేక్. అత్తయ్య కూడా మామ య్యతో పోట్లాడుతుందన్న సత్యాన్ని అతడి మనసంగీక రించడం లేదు.

సుభద్రమ్మ అతడి తలపై చేయి వేసి లాలనగా నిమ రుతూ "నీకు సముద్రం అంటే చాలా ఇష్టం కదూ అభీ.." అడిగింది.

ఆ ప్రశ్న ఎందుకు అడిగిందో అర్థం కాకపోయినా అవునన్నట్లుగా తలాడించాడు అభిషేక్.

"ఉవ్వెత్తున ఎగిసిపడుతూ తీరం చేరాలని ఆరాట పడే అలల తాకిడి, ఆ కెరటాలు ఒకదానినొకటి ఢీ కొంటూన్నప్పుడు వినిపించే హోరు..ఇవి లేని సము ద్రాన్ని నువ్వూహించగలవా అభీ!"

"లేదు అమ్మమ్మా! సముద్రానికి అవేకదా అందం!"

"సంసారం కూడా సముద్రంలాంటిదే నాన్నా..ఎంత అన్యోన్యమైన కాపురంలోనైనా చిన్న చిన్న కలహాలు ఉండి తీరాలి. ఏ అలజడీ లేకుండా స్తబ్దుగా ఉండే సాగరాన్ని ఎలా ఊహించలేమో, చిలిపితగాదాలు చిరుకొట్లాటలు లేని కాపురం కూడా అలానే నిస్సారంగా ఉంటుంది."

వింతగా చూడసాగాడు అభిషేక్.

"మొదట్నుంచీ మీ నాన్నకి కోపం చాలా ఎక్కువ. మీ అమ్మ నోట్లో వేలుపె డితే కొరకలేనంత అమాయకంగా ఉండేది. నువ్వు పుట్టేవరకూ కూడా మీ నాన్నతో చను వుగా మాట్లాడి ఎరగదు.

మీరు పుట్టిన తరువాత సంసార సాగరాన్ని ఈదే ప్రయత్నంలో, ఆమెకు అసహనం కాస్త ఎక్కువైన మాట వాస్తవమే. అది మీ నాన్న మీద గౌరవం లేకో, తనమాటే చెల్లాలన్న పంతం వలనో కలిగినది మాత్రం కాదు.

తనలోని ఒత్తిడిని బయటకు పారద్రోలే మార్గం అది. తన అస్తిత్వం కోసం జరిపే పోరాటంలో తనకి తెలియ కుండానే నోరు చేసుకుంటోంది.

ఇన్నేళ్ల కాపురం తరువాత తన భర్త తనవాడేనన్న నమ్మకం కుదరగానే చనువు పెరిగింది. ఆ చనువుతోనే మీ నాన్నతో పోట్లాడుతుంది. తనకి బలంగా తన పిల్లలు నిలుస్తారన్న ఆత్మవిశ్వాసం మీ అమ్మచేత అలా చేయి స్తోంది."

అమ్మమ్మ విశ్లేషణ విన్న అభిషేక్‌కి, ఇన్నాళ్ళూ తల్లిలో తానెరుగని విభిన్నకోణం దర్శనమిచ్చింది. మన సులో ఏమూలో కన్నవారి పట్ల గల తేలిక భావం మాయమైంది.

'అలకలు-అపార్థాలు, కలహాలు, క్షమాపణలు, రంకెలు వేయడాలు, రాజీపడడాలు ఇవన్నీ సంసార సంద్రాన్ని చైతన్యవంతం చేసే అంశాలు. ఏ జంట దాంపత్యంలోనైనా ఇవి తప్పనిసరిగా ఉండాలి. లేకపోతే ఆ దాంపత్యం రసహీనంగా ఉంటుంది.'

అమ్మమ్మ మాటలు మృదువుగా, అమ్మ పాడే లాలిలా కమ్మగా, వీనుల విందుగా వినిపించసాగాయి అభిషేక్‌కి.

ooo

"సరోజా..సరోజా.. మొన్న ఈ డ్రెస్ ఇస్త్రీ చేసి పెట్టమ న్నానుగా! ఎందుకు చేయలేదు?" గావుకేకలు పెట్టసాగాడు శ్యామసుందర్.

వంటగదిలో పిల్లలకి బాక్స్‌లు సర్దుతున్న సరోజ "అబ్బబ్బ..ఏంటా అరవడం? నాకేం చెవుడు లేదు" దీటుగా బదులిచ్చింది.

"ఆ ముచ్చట కూడా కావాలేంటీ ఉన్నవి చాలనట్లుగా..అయినా నీకీమధ్య మొగుడంటే భయం..భక్తీ లేకుండాపోయింది..నన్నుట్టి వెర్రి వెంగళాయిలా జమకట్టి పారేశావ్" కోపంతో చిందులు తొక్కాడు శ్యామసుందర్.

"అయ్యో రాతా! మీరు పెద్ద మినిస్టర్‌గారనీ, మీ అడుగులకి మడుగులొత్తాలి.." సరోజ వాగ్ధాటి అలా సాగిపోతూనే ఉంది.

గదిలో కూర్చుని పరీక్షల కోసమని శ్రద్ధగా చదువుకుంటున్న అభిషేక్ ఈసారి చిరాకుపడ లేదు. వారి పోట్లాట మంగళవాయిద్యంలా హాయి గొలుపుతోందెందుకో..

అది తనకు సహజమేనన్నట్లుగా, వెన్నెల్లాంటి దరహాసం..చిందిస్తూ పుస్తకంలో లీనమైపో యాడు.

## అన్నీ మంచిరోజులే!

*స్నేహకి ఈ ఏడాది బాగా కలిసొచ్చే సంవత్సరంగా చెప్పు కుంటోంది. ఎందుకంటే 2008 ఆరంభం నుంచీ తనకి తమి ళనాట ఆఫర్లు బాగా వస్తున్నాయిట. తెలుగులో ప్రస్తుతం స్నేహకి 'పాండురంగడు' సినిమా మీదే ఆశలెక్కువున్నాయి. అయితే తమిళనాట మాత్రం అరడజనుకి పైగా సినిమాలు చేస్తున్న స్నేహ వీటిలో ఏ ఒక్కటి సక్సెస్ అయినా కెరీర్ మలుపు తిరడం ఖాయం అని భావిస్తోంది. ఏ భాషలో అయి తేనేం బిజీగా వున్నామా లేదా అనేదే కదా కావాలి!*

